## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

**కూకట్‌పల్లి:** చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఆల్విన్‌కాలనీ ఏఈ బి.శరత్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. మాధవరంనగర్ ఫీడర్ పరిధిలోని మాధవరం కాలనీ, కమలప్రసన్న నగర్, వెంకటేశ్వరనగర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు..

◆ ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ,సాయినగర్, జలకన్య దగ్గర ప్రాంతాల్లో ఉదయం 12 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు..

◆ మాధవినగర్ ఫీడర్ పరిధిలోని శుభోదయకాలనీ, నవోదయకాలనీ, విజయ్‌నగర్ కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

**భాగ్యనగర్ సెక్షన్ పరిధిలో...**

**భాగ్యనగర్‌కాలనీ:** విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు భాగ్యనగర్ సెక్షన్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. హెచ్ఎంటీ హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జయానగర్, మాధవినగర్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ ఉండదన్నారు. అదే విధంగా ఫేజ్ 2 ఫీడర్ పరిధిలో భాగ్యనగర్‌కాలనీ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

### 20 నుంచి వాటర్ పోలో చాంపియన్‌షిప్

**గచ్చిబౌలి:** గచ్చిబౌలి స్టేడియం స్విమ్మింగ్ పూల్‌లో ఈ నెల 20 నుంచి 2వ జాతీయ వాటర్ పోలో చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ పోటీల్లో 16 జట్లు పాల్గొంటాయని, నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, బెంగళూర్, జైపూర్‌తో పాటు పలు రాష్ట్రాల జట్లు పాల్గొంటాయని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఉమేష్, చీఫ్ ప్యాట్రన్ కొండా విజయ్‌కుమార్, సమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బాలానగర్:** బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజునగర్, నవజీవన్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ డాక్టర్ భీంరావు అంబేడ్కర్ విగ్రహాలను ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, స్థానికులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**మాదాపూర్:** కళాకారులు కూచిపూడి నృత్యం ప్రదర్శించి సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం భారతీయ కళాక్షేత్రం శిష్యబృందం సాయినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నమయ్య సంకీర్తనలు, కూచిపూడి, కోలాటం ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. సత్యనారాయణ శిష్యబృందం భక్తి సంకీర్తనలను ఆలపించారు. రష్మిత, అశ్విని శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వినాయకకౌతం, పుష్పాంజలి, గణేశ్ వందన, జతిస్వరం, రామాయణశబ్దం, హనుమచాలీసా, జనుతశబ్దం, తరంగం, మల్లికార్జున కౌతం, మంగళం తదితర అంశాలను ప్రదర్శించి అలరించారు. వైశాలి బృందం కోలాటం ప్రదర్శనతో అలరించారు.

### కాంగ్రెస్‌లో చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొట్టిముక్కల వెంగళరావు

**కూకట్‌పల్లి:** ఓల్డ్ బోయినపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు 20మంది ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొయిజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి గొట్టిముక్కల వెంగళరావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నజీర్, ఖాజా, ఫిరోజ్, మొజిస్, ముజాఫ్ఫార్, నయీమ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

### సాయిబాబాకు అన్నాభిషేకం

**ఫిలింనగర్:** బంజారాహిల్స్ విశ్వసాయి మందిరంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయంలో మాఘమాస మహోత్సవంలో భాగంగా ఆదివారం బాబాకు అన్నాభిషేకం వైభవంగా జరిగింది. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# జై శివాజీ

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

- శివాజీ జెండాలు చేతపట్టి ర్యాలీగా వెళ్లిన ప్రజలు
- సేవా కార్యక్రమాలు చేపట్టిన సంఘాలు, అసోసియేషన్లు



మూసాపేటలో శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యేకు బహూకరిస్తున్న నిర్వాహకులు



కేపీహెచ్‌బీలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



వివేకానందనగర్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహేందర్

**కూకట్‌పల్లి:** కేపీహెచ్‌బీ రోడ్డు నం.1లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ఆదివారం బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరి పేరు చెబితే శత్రువులు భయపడతారో... ఎవరి పేరు చెబితే హిందూ మతంలో ఉత్సాహం ఉరకలెత్తుతుందో ఆయనే మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. మరాఠ సామ్రాజ్యానికి నాంది పలికిన వీరుడు... తరాలు గడిచినా నేటికీ ఆయన మనకు ఆదర్శమని అన్నారు. ధైర్య, సాహసాలకు నిలువెత్తు రూపం శివాజీ అన్నారు. నాడు ఛత్రపతి శివాజీ చూపిన ధైర్యసాహసాలను పుణికి తెచ్చుకొని హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మనోహర్, సాయి, ధాకయ్య, హరిబాబు, శ్రావణ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రమ్యాగ్రౌండ్ నుంచి భారీ బైక్ ర్యాలీ...**

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బాలాజీనగర్ డివిజన్ సెక్రటరీ లక్ష్మీకల్యాణ్ ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులుసాదు ప్రతాప్ రెడ్డి, గురు ప్రసాద్, సత్యనారాయణ, సునీల్‌రెడ్డి, గంధం రాజు, కేపీహెచ్‌బీ సీఐ కిషన్, ఎస్ఐ వినయ్‌లు పాల్గొన్నారు.

**శంషీగూడ ఆశానగర్ కాలనీలో...**

**భాగ్యనగర్‌కాలనీ:** ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషీగూడ పరిధిలోని ఆశానగర్ కాలనీలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, పోశెట్టి గౌడ్, దాతి రమేష్, పి. సూరిబాబు, సిహెచ్. నరసింహ, కె. విజయకుమార్, వి. లక్ష్మణ్, ఎం. సాయిలు, ఎం. సంగారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాసులు, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**శివాజీ జయంతి సందర్భంగా అన్నదానం...**

**మోతీనగర్:** అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్‌లో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కె. మహేందర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బొంతు హరికృష్ణ, విజయ్, సుదర్శన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**కేపీహెచ్‌బీకాలనీలో...**

కేపీహెచ్‌బీకాలనీలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు యోగేష్ ప్రభు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కార్మికులకు, పేదలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు.



పేదలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు యోగేష్ ప్రభు





కేపీహెచ్‌బీ, మూసాపేట డివిజన్లలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం

**కుత్బుల్లాపూర్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం ఎన్‌టీఆర్‌నగర్, బాల్‌రెడ్డినగర్, సూర్యనగర్, గణేష్‌నగర్‌లలో పార్టీ జెండాలను ఎగురవేసిన హన్మంతరెడ్డి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేశారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలతో ప్రజలను మోసం చేశాయన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల పేరుతో కమీషన్లు దండుకోవడమే పనిగా బీఆర్ఎస్ మంత్రులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చేందుకు సహకరించాలని కోరారు.

◆ ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, నాయకులు జేమ్స్, సంజీవరెడ్డి, ఆనంద్‌రావు, జాకీర్, జెస్సీ పాల్, ఆగమయ్య, సిద్దయ్య, ఈశ్వర్, సంగమ్మ, బాలరాజు, వనజ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ‘అన్వేషణ’లో సత్తాచాటిన ఎంఎల్ఆర్ఐటీ విద్యార్థులు



**దుండిగల్:** అన్వేషణ–2023లో దుండిగల్‌కు చెందిన మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఎల్ఆర్ఐటీ) కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగిన దక్షిణ భారతదేశ స్థాయి అన్వేషణ–2023లో ఎంఎల్ఆర్ఐటీకి చెందిన బీటెక్ ఈసీఈ విభాగం విద్యార్థులు మొహమ్మద్ ఖాదర్ పాషా, కోమటి సతీష్ దుండిగల్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఆయేషా(8వ తరగతి), శివానీ (9వ తరగతి) విద్యార్థులతో కలిసి రూపొందించిన బ్రెయిన్ కంట్రోల్ వీల్ ఛైర్‌కు ప్రథమ బహుమతి లభించింది. వీరు రూ.30 వేల నగదు పురస్కారంతో పాటు ప్రశంస పత్రం అందుకున్నారు.

◆ అదే విధంగా ఈసీఈ విభాగానికి చెందిన కళ్యాణ్‌రెడ్డి, విశ్వతేజ, వంశీ దుండిగల్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు వర్షిత, వైష్ణవిలతో కలిసి క్రాప్ డ్రైయర్‌ను రూపొందించగా కన్సలేషన్ బహుమతి కింద రూ.5వేల నగదు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఆదివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ రావులు విద్యార్థులను అభినందించారు.

◆ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ కళాశాలలో ప్రవేశం పొందిన ప్రతీ విద్యార్థికి నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు వారు వినూత్న ఆలోచనలకు సృజనాత్మకత జోడించి నూతన ఆవిష్కరణలు చేసే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అన్వేషణ–2023లో తమ విద్యార్థులు విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించడానికి ఇది ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్‌వీఎస్ ప్రసాద్, కో.ఆర్డినేటర్ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగప్రసాద్ రెసిడెన్సీవాసులకు తాగునీటి కనెక్షన్

**శేరిలింగంపల్లి:** హుడాట్రేడ్ సెంటర్‌లోని రంగప్రసాద్ రెసిడెన్సీవాసుల చిరకాల కోరిక ఆదివారం సాకారమైంది. రెసిడెన్సీవాసులకు మంజీరా నీటి కనెక్షన్‌ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికీ తాగునీరు అందించడమే జీహెచ్ఎంసీ, ప్రభుత్వ లక్ష్యం అన్నారు. హుడాట్రేడ్ సెంటర్‌ను ఆదర్శకాలనీగా తీర్చిదిద్దడం కోసం ప్రయత్నం చేస్తున్నామని, దశలవారీగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. డివిజన్‌లో ఎక్కడా తాగునీటి సమస్యలు లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రతినిధులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రాజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్యాంసుందర్, అమర్‌నాథ్, ఆదినారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పూజలు, అన్నదానాలు



అన్నదానంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ జరిపేటి జైపాల్



హరిహర క్షేత్రంలో జరిగిన హోమంలో పాల్గొన్న కృష్ణసూరి

**ఆల్విన్‌కాలనీ:** ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి సమేత సుందరేశ్వరస్వామి ఆలయం వద్ద శివరాత్రి పూజలను కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు, ఆలయ ధర్మకర్త మారెళ్ల శ్రీనివాసరావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ జరిపేటి జైపాల్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజా, సూర్యప్రకాష్‌రావు, రాజేందర్, పోచయ్య, నర్సింగ్ చారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**హరిహర క్షేత్రంలో రుద్ర హోమం**

**మూసాపేట:** భరత్‌నగర్‌కాలనీలోని హరిహర క్షేత్రంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణ సూరి సమక్షంలో రుద్ర హోమం, నిత్య అభిషేకాలు, పూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### బీజేపీలోకి చేరికలు

**గచ్చిబౌలి:** గిరిజనుల అభ్యున్నతికి తమ పార్టీ కట్టుబడి ఉందని బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని చంద్రానాయక్‌తాండలో బీజేపీ నాయకుడు రాధాకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. గిరిజనులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తమ పార్టీ ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గిరిజన మహిళను రాష్ట్రపతిని చేయడం బీజేపీకి మాత్రమే సాధ్యమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ హయాంలో చంద్రానాయక్‌తాండలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు.

### లైవ్ మ్యూజిక్ షో

**మాదాపూర్:** మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో ఆదివారం చిన్నారుల విద్య కోసం ఫండ్ రైజింగ్ కార్యక్రమం నిర్వహించారు. సాఫ్‌కిన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన చిన్నారుల విద్యాభ్యాసం, భవిష్యత్ కోసం పామ్‌టెన్ ఐటీ సంస్థ లైవ్ మ్యూజిక్ షో నిర్వహించింది. ఈ లైవ్ షోలో ప్రముఖ సినీ గాయకులు చిత్ర, ఎస్పీ చరణ్ పాల్గొని సినిమా పాటలు పాడి అలరించారు.

### సన్మానం



ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును వీహెచ్‌పీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నాయకులు జి.సత్యంజీ, యాదిరెడ్డి, పండిరినాథ్, మోహన్‌రావులను సన్మానించారు.

– కూకట్‌పల్లి

## హ్యాపీ బర్త్ డే ఎమ్మెల్యే సార్..

ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల నుంచి కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు విచ్చేసి కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు పుస్తకాలు, బ్యాగ్‌లు, ఇతర వస్తువులను బహూకరించారు. తనకు పుట్టిన రోజు తెలిపిన వారందరికీ ఎమ్మెల్యే కృష్ణారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

– కూకట్‌పల్లి



కూకట్‌పల్లిలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



శుభాకాంక్షలు తెలుపుతున్న బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు



ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి త్రిశూలం బహూకరిస్తున్న కార్పొరేటర్



సంతోష్, మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా



ఎమ్మెల్యేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు, నాయకులు

## సినీనటుడు నందమూరి తారకరత్నకు నివాళి





తారకరత్న పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి టీడీపీ ఇన్‌చార్జ్ రామోజు శివకుమార్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు

**ఆల్విన్‌కాలనీ:** ప్రముఖ సినీనటుడు నందమూరి తారకరత్న స్వర్గస్తులైన విషయం తెలియగానే ఆదివారం మోకీలలోని ఆయన నివాసానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో వెళ్లి తారకరత్న పార్థివదేహంపై పుష్పగుచ్ఛం అందజేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... తారకరత్న అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. సినీరంగంలో ఎంట్రీ ఇచ్చి ఒకే రోజు 9 సినిమాలు ప్రారంభించి గిన్నీస్ రికార్డ్ నెలకొల్పారని గుర్తు చేసుకున్నారు. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దాదాపు 23 చిత్రాల్లో నటించి మెప్పించిన హీరో తారకరత్న అని తెలిపారు. ఆయన మరణం సినీ రంగానికి తీరని లోటని అన్నారు.

**నివాళులు అర్పించిన రామోజు శివకుమార్**

నందమూరి తారకరత్న పార్థివదేహానికి కూకట్‌పల్లి డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ రామోజు శివకుమార్ ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తారకరత్న మృతి అత్యంత బాధాకరమన్నారు. నందమూరి కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుతున్నానని అన్నారు. నివాళులర్పించిన వారిలో కూకట్‌పల్లి అధ్యక్షుడు వెంకటయ్య, శ్రీధర్, టీఎన్ఎస్ఎఫ్ చేవెళ్ల పార్లమెంట్ సీనియర్ నాయకులు సాయిరాం, సందీప్, సిరాజ్, ఉత్తమ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నాం

### టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేఎం ప్రతాప్

**రంగారెడ్డినగర్:** కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నానని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఆల్‌మెలో ప్రైవేట్ లిమిటెడ్ యూనియన్ అధ్యక్షుడు కేఎం ప్రతాప్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఆల్‌మెలో ప్రైవేట్ లిమిటెట్ కంపెనీలో కార్మికుల వేతన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతాప్ మాట్లాడుతూ... నూతన వేతన ఒప్పందంతో ప్రతి కార్మికుడికి రూ.35వేల నుంచి 40వేల వరకు నెలసరి జీతం వస్తుందన్నారు. కార్మికుల పిల్లలకు చదవుల్లో 85 శాతం కంటే ఎక్కువ మెరిట్ మార్కులు వస్తే స్కాలర్‌షిప్‌లు, రిటైర్‌మెంట్ గిఫ్ట్, బెనిఫిట్‌లకు అదనంగా రూ.లక్ష ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేసిన ప్రతాప్‌ను ఈ సందర్భంగా కార్మికులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కేపీ విశాల్‌గౌడ్, పరిశ్రమ ప్రధాన కార్యదర్శి శాంతారావు, ఉపాధ్యక్షులు రాంచందర్, శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్, కోశాధికారి జయన్న, కార్యనిర్వాహణ కార్యదర్శి సురేష్, కంపెనీ యూనియన్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.